అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 06 జూన్ 2023



కల్లుగీత కార్మికసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక
నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో సోమవారం కల్లుగీత కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆ సంఘం అధ్యక్షుడిగా కునురు నాగమల్లు, ఉపాధ్యక్షుడిగా కొండ సోమ నరసయ్య, కార్యదర్శిగా లోడే వెంకన్న, మరియు డైరెక్టర్లుగా నిమ్మల యాదయ్య,చిత్తలూరి పెద్దయాదగిరి, ఖమ్మంపాటిరవి, రెడ్డిమల్లయాకన్న, చిత్తలూరి నర్సమ్మ, ఎరుకల సత్తమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన కల్లుగీత కార్మిక సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కార్మికులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	40.5	23.0
సూర్యాపేట	40.9	32.1
యాదాద్రిభువనగిరి	39.6	29.6

ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం

- సెంటర్లలో 50 వేల బస్తాల ధాన్యం రాశులు
- రెండు నెలలుగా ధాన్యం అమ్ముకోలేక పడిగాపులు
- ప్రయివేటుకే అమ్ముకున్న సగం మంది రైతులు
- లారీలు రాక, మిల్లర్లు దించుకోక రైతుల అగచాట్లు
- అమ్ముకున్న రైతులకు నిలిచిన చెల్లింపులు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలంలో యాసంగి సీజన్లో 10 వేల 16 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. సుమారు 2 లక్షల 80 వేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ధాన్యం కొనుగోలు కోసం మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో నాలుగు కొనుగోలు కేంద్రాలు, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఎనిమిది కొనుగోలు కేంద్రాల(ఖ్రాయపల్లి, రహీంఖాన్ పేట)తో పాటు పాలడుగు గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఒక సెంటర్ ఏర్పాటు చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 350 మంది రైతుల నుంచి 25 వేల 619 క్వింటాళ్లు, సింగిల్ విండో ఆధ్వర్యంలో 788 మంది రైతుల నుంచి 58 వేల 460 క్వింటాళ్లు, పాలడుగు రైతుసంఘం ద్వారా 68 మంది రైతుల నుంచి 7280 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు. అకాల వర్షాలతో, సకాలంలో లారీలు రాక, రైస్ మిల్లర్లు పెట్టే కొర్రీలతో ఆయా కేంద్రాల్లో పూర్తి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఇంకా సుమారు 50 వేల బస్తాల ధాన్యం రాశులు పేరుకుపోయాయి. అకాల వర్షాలతో ఇప్పటికే పలుమార్లు ధాన్యం తడిసి మొలకెత్తి, రంగుమారడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైస్ మిల్లర్లు రకరకాలకొర్రీలు పెడుతూ బస్తాకు మూడు కిలోల వరకు కటింగ్ పెడుతూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన కోటా మేరకు కూడా మొదట్లో లారీల నుంచి దిగుమతి చేసుకోకపోవడంతో మూడు, నాలుగు రోజులు మిల్లుల వద్దే నిరీక్షించాల్సి రావడంతో తమకు కిరాయి గిట్టుబాటు కావడం లేదనిలారీల యజమానులు కేంద్రాలకు లారీలు పంపకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో లారీల యజమానులు బస్తాకు రూ.5 నుంచి 10 వసూలు చేస్తున్నా గత్యంతరం లేక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. ఏ గ్రేడ్ కింద కాకుండా సాధారణ రకం కిందనే దించుకోవడం, బస్తాకు మూడు కిలోల కటింగ్ తో మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. తమకు కేటాయించిన కోటా అయిపోయిందని ప్రస్తుతం మిల్లర్లు బస్తాలు దింపుకోవడానికి నిరాకరిస్తుండటంతో తూకాలు నిలిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కోతలు ప్రారంభమైన వెంటనే కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరుకపోవడం, అకాల వర్షాలతో, రోజుల తరబడి కేంద్రాల్లో పడిగాపులు పడి ఇబ్బందులు పడలేక సగం మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకే అమ్ముకున్నారు.

మండలంలో 2 లక్షలా 80 వేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు అంచనా వేయగా కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 91 వేల 359 క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన 50 వేల బస్తాల ధాన్యం కూడా కొనుగోలు చేస్తే లక్షా 41 వేల 359 క్వింటాళ్లు కొన్నట్టవుతుంది. దీంతో మిగతా ధాన్యమంతా రైతులు

> **యాసంగి**
> **ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. లారీలు రాక, రైస్ మిల్లర్లు పెట్టే కొర్రీలతో రెండు నెలలవుతున్నా పూర్తి ధాన్యం కొనకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది.మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ఇంకా సుమారు 50 వేల బస్తాల ధాన్యం రాశులు పేరుకుపోయింది.**



ప్రైవేట్ వ్యాపారులకే అమ్ముకున్నారని తెలుస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకున్న రైతులకు డబ్బులు చెల్లించడం లేదని, ఇప్పటి వరకు కేవలం 30శాతం మంది రైతులకే చెల్లించినట్టు అధికారులు తెలిపారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో ఇటు ధాన్యం కొనక, అటు కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంకా రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే పూర్తి ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రెండు నెలలవుతున్నా...
బద్దం సత్తిరెడ్డి, రైతు, పాలడుగు



పాలడుగు కొనుగోలు కేంద్రంలో 225 బస్తాల ధాన్యం తెచ్చి పోసి రెండు నెలలవుతుంది. నేటికీ కొనుగోలు చేయలేదు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి, లారీలు రాక, మిల్లర్లు ధాన్యం దించుకోకపోవడంతో కొనుగోళ్ల సక్రమంగా జరగడం లేదు. సుమారు రెండు నెలలుగా కేంద్రంలోనే పడిగాపులు పడాల్సి వస్తుంది. కేంద్రంలో ఇంకా 80 మంది రైతుల ధాన్యం ఉంది. అధికారులు ఇబ్బందులు తొలగించి కేంద్రంలో ఉన్న పూర్తి ధాన్యం వెంటనే కొనాలి.

కొనుగోలు పూర్తి చేసి రైతులకు డబ్బులు చెల్లించాలి
గుండు వెంకటనర్సు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, మోత్కూరు



కేంద్రాల్లో కొనుగోళ్ల నిలిచిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోయి, రైస్ మిల్లర్ల నిలువు దోపిడీతో రైతులు అరిగోస పడుతున్నారు. ఇప్పటికీ కేంద్రాల్లో వందల మంది రైతుల ధాన్యం పేరుకపోయి పడిగాపులు పడుతున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమవుతుండటంతో ప్రభుత్వం వెంటనే కేంద్రాల్లోని పూర్తి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలి.

సమాజ హితంకోసం పనిచేసిన వారు చిరస్మరణీయులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



జీవించిన కాలంలో సమాజ హితం కోసం, పేదల తరపున వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన వారు చరిత్రలో చిరస్మరణీయులని ఆ కోవకు చెందిన నాయకుడు పులిచింతల వెంకటరెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీఫంక్షన్‌హాల్‌లో జరిగిన సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీలో తుది శ్వాస విడిచేంత వరకు కొనసాగడం అనేది గొప్పతనమని కొనియాడారు.అన్ని వర్గాల ప్రజల బాగు కోసం పోరాడే ఎర్రజెండా నీడలో వెంకట్‌రెడ్డి పార్టీ నాయకునిగా, ప్రజాప్రతినిధిగా అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఆయకట్టు ప్రాంతంలో ధాన్యం తూకాలలో జరుగుతున్న మోసాలపైన ,సాగునీటి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయిందన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ తుది శ్వాస విడిచేంతవరకు స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన పులిచింతల వెంకట్‌రెడ్డి జీవితం ఆదర్శవంతమైందన్నారు.పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి సామర్థ్యాలను ఉపయోగించి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకెళ్లిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు .అనంతరం పలువురు అఖిలపక్ష నాయకులు సంతాపసభలో మాట్లాడారు.అదేవిధంగా నల్లగొండ ఎంపీ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంకటరెడ్డి చిత్రపటం వద్ద పూలమాలలేసి నివాళులర్పించారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్‌రావు,ధీరావత్ రవినాయక్,కొలిశెట్టి యాదగిరిరావు,మేదరమట్ల వెంకటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు ఎరగాని నాగన్నగౌడ్, నిజాముద్దీన్,దొంగరి వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు పాలకూరిబాబు, మామిడి వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ నాయకులు మేకల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు అట్లూరి హరిబాబు, గొట్టె వెంకటరామయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీసభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గిబ్రహ్మం, వట్టెపు సైదులు, భూక్యాపాండునాయక్,కె.అనంతప్రకాశ్, కె.నగేష్, నర్సయ్యముత్యాలు, బెల్లంకొండసత్యనారాయణ, మండల కార్యదర్శులు పోసనబోయినహుస్సేన్, మాలోతు బాలునాయక్, పట్టణ కార్యవర్గ సభ్యులు తుమ్మకొమ్మ యోన, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళికృష్ణ, చిన్నం వీరమల్లు,పాశం నర్సయ్య, వెంకటనారాయణ, జగన్మోహన్‌రెడ్డి,తుమ్మల సైదయ్య,వీరయ్య, వెంకటచంద్ర తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీకి నిధులు కేటాయించాలి

బీకేఎంయూ, ఏఐఏడబ్ల్యూయూ
నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీచట్టానికి 2.65 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బీకేఎంయూ, ఏఐఏడబ్ల్యూయూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లోడంగి శ్రవణ్‌యాదవ్, జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, మహిళ కూలీలా జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికిసరిపడా నిధులు కేటాయించకుండా పని దినాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం కూలీల వ్యతిరేక ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బడ్జెట్‌లో 2.65 లక్షల కోట్లు కేటాయించి విస్తరింపజేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలలో ఉపాధి కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు.కూలీల ఫోటోలు రెండుసార్లు అప్లోడ్ చేసే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, 55 ఏండ్లు దాటిన వ్యవసాయ కూలీలకు నెలకు రూ.5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. సొంత ఇంటి స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఎండలను దృష్టిలో పెట్టుకొని నల్లగొండ జిల్లాలో కూలీలకు సమ్మర్ అలవెన్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్.ఉషయ్య, కాగితపు వెంకన్న, ఎస్‌కే.షరీఫ్, విశ్వనాధుల లెనిన్, గండమల్ల రాములు, మన్నె బిక్షం, గుండాల సత్తయ్య, మేకల బిక్షం, సివర్ల లింగస్వామి, కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సంకెళ్లు వేసిన రాష్ట్ర ప్రభుత్వం

- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. ప్రధాని రాహులే
- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో శాంతియుతంగా సమస్యలపై స్పందించి న్యాయం చేయాలని అడిగిన రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు సంకెళ్ల వేసిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఏపీసీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంతరావు విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జైలులో నాన్ బెయిలబుల్ కేసులతో ఉన్న భువనగిరి, ఆలేరు రైతులు, కాంగ్రెస్ నాయకులను ఆయన పరామర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా జైలు భయట ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్ఆర్ బాధితుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా కేసులు పెట్టడం దారుమని, ఇది పెద్ద స్కామ్ అన్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వెంచర్లకు సహకారం అందించాలనే దురుద్దేశంతోనే రైతులపై ప్రణాళికా బద్ధంగా కేసులు నమోదు చేయించారన్నారు. ప్రజాప్రతినిధులపై ఎలాంటి దాడి చేయకున్నా, ఎలాంటి ఆయుధాలు రైతుల వద్ద లేకపోయినా కానీ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అమాయక రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి 450 ఎకరాల భూమిని తీసుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వెంచర్ల నిర్వాహకులతో స్థానిక ఎమ్మెల్యే కుమ్మక్కయ్యాయరని, సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇది నిజామో కాదో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దశాబ్ది ఉత్సవాలకు రూ.105 కోట్లు కేటాయించి రైతులను జెలులో పెట్టి దశజయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం శోచనీయమన్నారు. మీడియా అందరికి సమానమే అందరికి యాడ్స్ ఇవ్వాలని, వారిపై వ్యత్యాసాలు చూపవద్దన్నారు. వచ్చే ఎన్నికలలలో తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, దేశంలో రాహుల్ గాంధీయే ప్రధాన మంత్రి అవుతారన్నారు. రైతుల మీద అన్యాయపు కేసులను ఎత్తి వేసి వారి భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్రెడ్డి, బొంత వెంకటయ్య, కోట శ్రీనివాసరావు, సూరెడ్డి సరస్వతి, పాశం నరేష్రెడ్డి, సూరెడ్డి సరస్వతి, జూలకంటి సైదిరెడ్డి, చర్లపల్లి గౌతమ్, కార్తీక్, గాలి నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాచరాజు జయప్రకాశ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులునందిని సిద్దారెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

పోరాటాల పురిటి గడ్డ భువనగిరి ప్రాంతంలో ఎన్నో సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించిన కాచరాజు జయప్రకాశ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని , తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు, రచయిత నందిని సిద్ధారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరిలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన కాచరాజు జయప్రకాశ్ సంతాప సభలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో, తెలుగు భాషా రక్షణ ఉద్యమం లో కాచరాజు జయప్రకాశ్‌చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కవి పాత్ర సమాజంలో చాలా విలువైనదని,తన కలం ద్వారా ఒక ఊరును, ఒక పట్టణాన్ని, చివరకు సమాజాన్నే మార్చగలడని అన్నారు. సాహితీ ప్రియునిగా కాచరాజు జయప్రకాష్ సమాజం లో సామాజిక రుగ్మతలను, రూపుమాపుటలో క్రియాశీలకంగా పనిచేసాడని తెలిపారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాచరాజు జయప్రకాష్ అందరివాడని, తలలో నాలుకలా కలిసి మెలిసి ఉండేవాడని తెలిపారు. రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ కాచరాజు జయప్రకాష్ నిరంతరం సామాజిక సమస్యల్ని పరిష్కరించడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేవారన్నారు. ఎమున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ సామాజిక ఉద్యమ నాయకులు కాచరాజు జయప్రకాష్ మరణం తీరని లోటన్నారు. లోక్ సత్తా ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సమావేశంలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగా అరుణ, సింగరాజు పల్లి ప్రధానోపాధ్యాయులు కళావతి, రిటైర్డ్ ఎం ఈ ఓ కంఠం



చంద్రమోహన్, బండారు రవివర్ధన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి.అతహర్, సీపీఐ జిల్లా అధ్యక్షులు గోద శ్రీరాములు, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, ఎస్ మల్లారెడ్డి, ఎస్ కే హమీద్ పాషా, శ్రీనివాసాచార్యులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ అక్షింతల కృష్ణమూర్తి, పోలి శంకర్ రెడ్డి, జిట్టా భాస్కర్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు ఉమామహేశ్వర్,బీఆర్ఎస్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు, విశ్వేశ్వర్ రావు, వైజయంతి, రమేష్, ఇటికాల లావణ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు కోట స్వామి, పాశం శివానంద్, బండారు జయశ్రీ, ఎర్ర శివరాజ్, కే మల్లేశం,ఆవుల వినోద్, వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చీకటి తెలంగాణ కాదు... వెలుగుల తెలంగాణ

- తెలంగాణపై అసూయ పడుతున్న ఇతర రాష్ట్రాలు
- విద్యుత్ విజయోత్సవ ప్రగతిలో గుత్తా, భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉమ్మడి రాష్ట్రంలో చీకటి తెలంగాణగా ఉండగా నేడు వెలుగుల తెలంగాణగా మారిందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ విజయోత్సవ ప్రగతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కోతలు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, వేలాడుతున్న తీగలు ఉండేవని, కరెంటు కోసం నిద్రాహారాలు మాని మేలుకొని ఉండే వారిని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సిద్ధిస్తే విద్యుత్ సౌకర్యం లేక అంధకారంగా మారుతుందని ఆనాటి ప్రభుత్వాలు చెప్పాయని గుర్తు చేశారు. ఆనాడు రాష్ట్రంలో 7 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన జరిగితే నేడు కేసీఆర్ నాయకత్వంలో 13 వేల మెగా ఓట్ల విద్యుత్ ఉత్పాదన జరుగుతుందన్నారు. నిరంతరం విద్యుత్‌తో పాటు వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ అందించిన ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు. రెప్పపాటున కూడా కరెంటు పోయిన దాఖలాలు లేవని రాష్ట్రమంతా వెలుగులు జిమ్ముతున్నాయని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణను చూసి ఇతర రాష్ట్రాలు అసూయ పడుతున్నాయన్నారు. పరిశ్రమలు కూడా నిరంతర విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరు నగర్ భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీలు నూకల సరళ హనుమంతరెడ్డి, నందిని రవితేజ, బాలాజీ నాయక్, జెడ్పిటిసి పద్మా వెంకటేశ్వర్లు, జెడ్పి కోఆప్షన్ మోసిన్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రశేఖర్, డీఈ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోండి

నవతెలంగాణ-నకిరేకల్



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలందరూ పర్యావరణహిత జీవన శైలిని అరవర్చుకోవాలని సివిల్ జడ్జి ఎస్‌కే. ఆరిఫ్ పేర్కొన్నారు. సోమవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జేవీవీ, ఈపీఎఫ్ సంయుక్త నిర్వహణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం జేవీవీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, ఈపీఎఫ్ అధ్యక్షుడు బీ. శ్రీనివాసరావు, స్థానిక న్యాయవాదులు పోతుల మల్లయ్య, ప్రకాష్‌రావు, లింగస్వామి, జేవీవీ, ఈపీఎఫ్ బాధ్యులు పి. దామోదర్, చల్లోజు శ్రీనివాస్, వి. నగేష్, మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీరు నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు పట్టివేత

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణకేంద్రంలో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యక్తిని సోమవారం స్థానిక వ్యవసాయ అధికారులు పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకట శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపిన వివరాల ప్రకారం .. పట్టణంలోని రెడీ గూడెం రైల్వే ట్రాక్ పక్కన గల మల్ రెడ్డి పృథ్వీ రెడ్డి వ్యవసాయ భూమి వద్ద తనికి చేశారు.పోచమ్మవాడకు చెందిన మల్‌రెడ్డి పృధ్వీరెడ్డి వద్ద పర్యావరణంకు హాని కలిగించే ఆరు కిలోల హెచ్టి బిటి - 3 పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. అతన్ని విచారించగా గుంటూరు జిల్లా కు చెందిన మారాచు సురేష్ బాబు వద్ద కొనుగోలు చేసి పంట వెయ్యడానికి, అమ్మడానికి తన వద్ద నిలువ ఉంచుకున్నట్టు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్టు తెలిపారు. నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి రైతుల నష్టపోవద్దని చెప్పారు. నకిలీ విత్తనాలపై ఎలాంటి సమాచారం ఉన్నా మీ ఊరు పేరు చెప్పకుండా నిర్భయంగా 8712662477 కి సమాచారం అందించాలని కోరారు. వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం గ్రామంలోని దివిస్ పరిశ్రమలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డేను నిర్వహించారు. దివిస్ పరిశ్రమ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగులకు ప్లాస్టిక్ వాడకం, తగ్గించుటపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నిర్మూలించి, చెట్లను పెంచి భూమిపై సమస్త జీవకోటి సుఖ సంతోషాలతో ఉండేలా చేద్దామని ఈహెచ్ డిపార్ట్‌మెంట్ వారు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దివిస్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి హేమంత్, పెండ్యాల శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, దివిస్ ఉద్యోగి వల్లూరి వెంకటరాజు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రజలకు నాణ్యమైన విద్యుత్

- ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆత్మకూర్‌ఎం



ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలతో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ప్రజలకు, రైతులకు కరెంటకష్టాలుతీరి నాణ్యమైన కరెంటు అందుతుందని ప్రభుత్వ విప్,ఆలేరుఎమ్మెల్యేగొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్ లో నిర్వహించిన ఆలేరు నియోజకవర్గం స్థాయి విద్యుత్ ఉత్సవాలలోఆమె పాల్గొని మాట్లాడారు ఉమ్మడి రాష్ట్రంలో లోవోల్టేజి సమస్య కరెంటు కోతల సమస్యల ప్రజలు, రైతులు, పరిశ్రమలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, నేడు అందిస్తున్న నాణ్యమైన విద్యుత్ తో మూతపడ్డ కంపెనీలన్నీ తిరిగి పునర్ ప్రారంభం అవడంతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందిస్తుందని, నాయీ బ్రాహ్మణులకు, రజకుల వృత్తుల షాపులకు, ఎస్సీ ఎస్టీలకు ఉచిత కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆమె చెప్పారు. ఎవరైనా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్రెడ్డి డీఆర్‌డీఏపీడీ నాగిరెడ్డి విద్యుత్ దంతూరి మల్లికార్జున్ తహశీల్దార్ జయమ్మ ఎంపీడీవో యాదగిరి ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పిటిసి కి నరేందర్ గుప్తా సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-1 సందేహాల నివృత్తికి హెల్ప్ డెస్క్

●జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కేటాయించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 51 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 16095 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందులో 191 మంది ఉర్దూ మీడియం అభ్యర్థులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ నెల 11 న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు, అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల నుండి 10.15 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని, 10.15 గంటలకు గేట్‌లు మూసి వేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ముందుగానే అడ్రస్ తెలుసుకొని చూసుకోవాలని సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ గుర్తింపు కార్డ్ తీసుకురావాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఓఎంఆర్ పత్రాలలో సరిగ్గా బబ్లింగ్ చేయాలని, లేనిపక్షంలో ఇన్ వ్యాలిడ్ కింద పరిగణిస్తారని పేర్కొన్నారు.

బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-హాలియా



బడి బయటి పిల్లలను బడిలో చేర్పించడం అందరి సామాజిక బాధ్యత అని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ రామచంద్రయ్య అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడెం ఆధ్వర్యంలో రామడుగు గ్రామంలో సోమవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ సదుపాయాలతో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. మరొక సెక్టోరియల్ ఆఫీసర్ వీ.వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా గుణాత్మక విద్య అందుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, పాషా, పురం వెంకటయ్య, సాగర్ల సత్తయ్య, దూసరి మధు, ఈగల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వీడ్కోలు, సత్కారం



నవతెలంగాణ-మిర్యాలగూడ

హజ్-2023 మిర్యాలగూడ యాత్రికులకు స్థానిక హజ్ సొసైటి ఆధ్వర్యంలో సోమవారం మస్జిద్ అర్ఫాత్‌లో వీడ్కోలు పలుకుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మౌలానా మహమ్మద్ వలీయుల్లా, ముఫ్తీ మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ హజ్ సందర్భంగా ఒడుదుడుకులు, ఇబ్బందులు ఉంటాయని సహనం, ఓపికతో అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని కోరారు. హజ్ విజయవంతం కావాలని, ప్రపంచ శాంతిని కోరుతూ దుఆ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి కార్యదర్శి అర్షద్ ఖాన్, బాధ్యులు ఎండీ.ఇస్మాయిల్, ఎండీ.వాజిద్, యాత్రికులు ఎంఎం.బేగ్, ఎండి.అన్వర్, ఎంఎం.బారి, ఎండి.ఖదీరుద్దీన్, ఎండి.ఫహీముద్దీన్, ఎంఎం.మతీన్, మస్జిద్ కమిటి అధ్యక్షుడు ఎండి.హఫీజుద్దీన్, నాత్ ఖ్వాన్ లు అబ్దుల్ అజీజ్, సమీఖాద్రీ, హంజాఖాద్రీ, సీనియర్ జర్నలిస్టు లు ఖాజాహమీదుద్దీన్, ఎండి.అస్లం పాల్గొన్నారు.

నాగిళ్ల శివయ్యకు నివాళులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామానికి చెందిన నాగిళ్ళ శివయ్య (70) మృతి చెందారు. సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ శివయ్య మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మెంబర్ చొప్పరి మల్లేశం, నాయకులు వంగూరి శంకరయ్య, పాలమాకుల అర్జున్, నాగిళ్ళ కిరణ్, స్వామి, శంకరయ్య, రుద్రవరం మహేష్, చంద్రయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-అడివిదేవులపల్లి

మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మండల ఎంపీపీ బాలాజీ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎంపీ బ్రిజ్ భూషణ్ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి పదవి నుండి తప్పించాలన్నారు. ఎఫ్ఐఆర్ ఆధారంగా అరెస్టు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేశ ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే క్రీడాకారులను ఎంతో గొప్పగా గౌరవించవలసిన కేంద్రం ప్రభుత్వం గత నెలరోజులుగా మహిళా రెజర్లు పోరాటం చేస్తున్న పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆ ఎంపీపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

'పేద ప్రజలకు అండగా ఉంటా'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పేద ప్రజలందరికీ ఎప్పుడు ఎవరికీ ఏ ఆపద వచ్చిన వారికి అండగా ఉంటూ తన వంతు సహాయంగా వారిని ఆదుకుంటానని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోర్రోని తండా గ్రామంలో గ్రామానికి చెందిన కొర్ర బాలు, మంగ్లీ దంపతులకు ఇల్లు లేక స్థానిక గ్రామపంచాయతీ భవనంలో నివాసం ఉంటుండడంతో విషయం తెలుసుకున్న ఎంపీపీ వారికి ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు నూతన ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల పరిధిలోని పేద ప్రజలందరికీ కూడా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లచ్చి రామ్‌నాయక్, పాండునాయక్, మంగ్యానాయక్, ఖదీర్, కార్తీక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తమ సేవలను గుర్తించి తమను రెగ్యులరైజ్ చేయాలని ప్రధాన డిమాండ్‌తో గత కొంతకాలంగా కాంట్రాక్ట్ అధ్యాపకులు సాగిస్తున్న పోరాటంలో భాగంగా సోమవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకుల సేవలను గుర్తించి రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూజీసీ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు కలిగి ఉన్న తాము, రెగ్యులరైజేషన్‌కు అన్ని విధాల అర్హులమని తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌ను గుర్తించి తప్పక న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మళ్ళ మధు, డాక్టర్ కర్ర అమరేందర్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ చారి, డాక్టర్ బిక్షమయ్య, డాక్టర్ సిహెచ్.శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తం ఇచ్చి... ఆపదను తప్పించి..

●28 సంవత్సరాల వయసులో 31 సార్లు రక్తదానం

●ఆదర్శంగా నిలుస్తున్న రామోజు శ్రీకాంత్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఆపద వచ్చింది.. రక్తం అవసరం ఉంది అని తెలియగానే రక్తం నేనిస్తాను.. ఆపదను తప్పిస్తానని ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తూ మనోధర్యాన్ని కల్పిస్తున్నారు మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన రామోజు శ్రీకాంతచారి. కులం, మతం చిన్న, పెద్ద, ఆడ, మగ తేడా లేకుండా ప్రమాదం జరిగిన, ప్రాణాపాయ స్థితిలో ఎవరున్నా రక్తం ఎక్కించాల్సి ఉందని కబురు అందితే చాలు రక్తదానంలో ముందుంటున్నారు.

ఆదర్శంగా నిలుస్తున్న రామోజు శ్రీకాంత్

28 సంవత్సరాల వయసులో 31 సార్లు రక్తదానం

ఒంట్లో ఉన్న రక్తం మరొకరికి ఇవ్వాలంటే వందసార్లు ఆలోచించే ఈ రోజుల్లో రామోజు శ్రీకాంత్ ప్రతి 90 రోజులకు ఒకసారి ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా సోమవారం చర్లపల్లి వద్ద ప్రమాదం జరిగింది. ఓ పాజిటివ్ రక్తం కావాలని కబురు అందగానే స్థానిక కామినేని వైద్య విద్య కళాశాలలో రక్తదానం చేశారు. ఇప్పటివరకు ఆయన 28 సంవత్సరాల వయస్సులోనే 31సార్లు రక్తదానం చేసిన ప్రాణదాతగా రామోజీ శ్రీకాంత్ పిలుస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడంలో ఉన్న సంతృప్తి మరో వేరే దాంట్లో ఉండదని ఆయన పేర్కొంటున్నారు. ఆపదలో ఉన్న వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి దీప్తి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సోమవారం డీఆర్‌డీఓ శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ కాళిందిని, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బోధనలో 'నీలగిరి' ది ప్రత్యేక స్థానం

●నాటినుండి నేటి వరకు ఎందరికో విద్యాబుద్ధులు

●కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులు

●ఈ ఏడాది కొత్తగా ఫుడ్ న్యూట్రిషన్, డేటా సైన్స్ కోర్సులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్నో విద్యాసంస్థలు ఉన్నప్పటికీ నీలగిరి విద్యాసంస్థలది ప్రత్యేకమైన స్థానం. నీలగిరి జూనియర్, డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నెట్, సెట్ క్వాలిఫై అయిన అధ్యాపకులతో విద్యార్థులకు నాణ్యమైన, క్రమశిక్షణతో కూడిన బోధనలు అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ఉత్తమ బోధనలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందిస్తూ.. స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎందరికో విద్యాబుద్ధులు నేర్పించింది నీలగిరి విద్యాసంస్థలు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. 2001లో డిగ్రీ కళాశాల స్థాపించి 2013 నుండి పీజీ కోర్సులను అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతోంది. అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందిస్తున్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ నిర్వహించే వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ నీలగిరి కళాశాల విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తున్నారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో వందకు వంద మార్కులు సాధిస్తున్నారు. వివిధ కంపెనీలు నిర్వహిస్తున్న జాబ్ మేళాలో సైతం విద్యార్థులు పాల్గొని ఉద్యోగాలను పొందుతున్నారు. నీలగిరి విద్యాసంస్థల్లో కళాశాలలోని విద్యార్థులకు విలువలతో కూడిన ప్రత్యేక విద్యా బోధనతోపాటు కమ్యూనికేషన్, టెక్నికల్ స్కిల్స్, మౌలిక పరీక్షలను ఎదుర్కొనే విధానం, రాత పక్షులకు సన్నద్ధమయ్యే విధానాన్ని నేర్పిస్తున్నారు. నీలగిరి కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారు. డిగ్రీ కళాశాలతో ప్రారంభమైన నీలగిరి విద్యాసంస్థ అనతి కాలంలోనే పీజీ అనంతరం జూనియర్ కళాశాలగా అవతరించింది. పదవ తరగతి తర్వాత కొత్తగా కళాశాలలో అడుగు పెట్టే విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారు. బాల, బాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతిని ఏర్పాటు చేశారు.



కళాశాల ప్రత్యేకతలు...

ఉత్తమ ఫ్యాకల్టీ ఇచ్చే బోధన. సొంత భవనంతో కూడిన కళాశాల, విశాలమైన తరగతి గదులు. ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రత్యేక తరగతి గదులు. ఫలితాలలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు. లైబ్రరీలో అన్ని వసతులతో కూడిన కెమిస్ట్రీ, జువాలజీ, బాటని, ఫిజిక్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్య. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, పర్సనాలిటీ డెవలప్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం కల్పించడం. క్రమశిక్షణతో కూడిన విద్య. సీసీ కెమెరాలతో నిఘా.

కళాశాలలో కోర్సులు

బీఎస్సీలో ఎంపీసీ, ఎంపీసీఎస్, బీజెడ్‌సీ. బీకాం జనరల్, బీకాం కంప్యూటర్స్. బీఏలో ఈహెచ్‌పీ, హెచ్ పీపీ విద్యా సంవత్సరం 2023-24 కు సంబంధించి బీఎస్సీ బీజెడ్‌సీలో ఫుడ్ న్యూట్రిషన్, ఎంపీసీలో డాటా సైన్స్ కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. పీజీలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ(ఆర్గానిక్) ఎం.కామ్ ఉన్నాయి.

ఇంటర్మీడియట్‌లో...

ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఎంపీసీలో (ఐఐటి - జేఈఈ), ఎంసెట్. బైపీసీలో నీట్, ఎంసెట్. సీఈసీ, ఎంఈసీలో సీఏ, సీపీటీలలో ప్రత్యేక తరగతులు నిర్వహణ. జూనియర్ ఇంటర్‌లో 36 మంది విద్యార్థులు 400 మార్కులకుపైగా సాధించారు. సీనియర్ ఇంటర్లో 23 మంది విద్యార్థులు 900లకు పైగా మార్కులు సాధించారు.



కార్పొరేట్ స్థాయి విద్య

మారం నాగేందర్‌రెడ్డి (ప్రిన్సిపల్)

మా కళాశాలలో తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నాం. విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపకులతో విద్యాబోధన జరుగుతుంది. విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తూ యూనివర్సిటీ టాపర్లుగా నిలుస్తున్నారు.

ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-నల్లగొండ

ఆశా కర్యకర్తలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పట్టణంలోని పానగల్లు, మాన్యం చల్క, లైన్ వాడ, రాములబండ పీహెచ్‌సీల ముందు ధర్నాలు నిర్వహించి మెడికల్ ఆఫీసర్లకు, ఆశా నోడల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని, అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని డిమాండ్ చేశారు. టీబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని కోరారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్కులవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని, 32 రకాల రిజిస్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని, పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని, జిల్లా ఆస్పత్రిలో ఆశాలకు రెస్టు రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని, ఆశలకు ప్రసూతి సెలవు ఇవ్వాలని, అర్హత కలిగిన ఆశలను ఏఎన్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వేరువేరు చోట్లలో జరిగిన ఈ ధర్నాలలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్య నారాయణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రేమలత, వీరభద్రమ్మకవిత శోభారాణి, మంగమ్మ కాశమ్మ, ఇందిరా, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఆశా కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైద్యులు సయ్యద్ ఇక్బాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రమావత్ కవిత, మండలం ప్రధాన కార్యదర్శి సునీత, మండల ఉపాధ్యక్షురాలు కవిత, జిల్లా కమిటీ సభ్యులు మమత, లలిత, మండల కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, విజయలక్ష్మి, శోభ, సైదమ్మ, నీలిమ, అండాలు, సునీత, వెంకటమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు : గ్రామంలోని ప్రజలకు నిరంతరం సేవలందించే ఆశా వర్కర్లకు పెరిగిన ధరలకు అనుగుణంగా నెలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరుకుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

దామరచర్ల : ఎగ్జామ్ రద్దు చేయాలని, కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో దామరచర్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఎదుట సోమవారం ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు, కమిటీ సభ్యులు జయమ్మ, పద్మ కవిత, శ్రీలక్ష్మి, ఇందిరా, చంద్రకళ సంతోష, కట్టు పద్మ, రమాదేవి, సావిత్ర, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు సీపీఐ(ఎం) దామరచర్ల మండలం కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్, సీనియర్ నాయకులు ఎస్.పాపా నాయక్, శ్రీనునాయక్, సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు ఎస్కే .సుభాని సంఘీభావం తెలిపారు.

ప్రతి రంగానికీ 24 గంటలు విద్యుత్ సరఫరా

● ఉచిత విద్యుత్‌తో రైతులకు అండగా ప్రభుత్వం

● విద్యుత్ విజయోత్సవంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రం ఏర్పాటుకు మందు సరైన కరెంట్ సరఫరా లేక ఇబ్బందులు పడిన రైతులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రతి రంగానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం లక్ష్మీ గార్డెన్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నల్లగొండ శాసనసభ నియోజకవర్గ "విద్యుత్ విజయోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2014 ముందు కరెంటు సరఫరా సరిగా లేక రైతులు పంట పండక కండ్ల ముందే ఎండిపోతున్న పంటను చూసి ఆరుగాలం కష్టపడిన పంట చేతికి రాక రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 తర్వాత రైతులు బాగుండాలి అందుకోసం కరెంటు సమస్య పరిష్కరించాలని సీఎం కేసీఆర్ విద్యుత్ రంగ నిపుణులైన ఇంజనీర్లతో అనేకమార్లు చర్చలు జరిపి విద్యుత్ సంస్కరణలు గావించి తెలంగాణ వచ్చాక మొదటి సంవత్సరం తొమ్మిది గంటలు, రెండవ సంవత్సరము నుండి 24 గంటల కరెంటు సరఫరా ఇచ్చి వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకున్న ప్రభుత్వమని తెలిపారు. జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక విద్యుత్ రంగంలో మనం సాధించిన ప్రగతిని తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా 24 గంటల విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేస్తున్నది విద్యుత్ శాఖ అని తెలిపారు. ప్రపంచంలో ఐక్య రాజ్య సమితి హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్ లో విద్యుత్ కూడా ఒక పారా మీటర్ అని, మన దేశం కంటే మన రాష్ట్రంలో సగటున 70శాతం ఎక్కువగా తలసరి విద్యుత్ వాడకం ఉందన్నారు. అనంతరం విద్యుత్ శాఖ డీఈ శంకరయ్య ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ పంకజ్ యాదవ్, ఎంపీపీలు కరీంపాషా, విజయలక్ష్మి జడ్పిటిసి చిట్ల వెంకటేశం, సింగిల్ విండో చైర్మెన్ వంగాల సహదేవరెడ్డి, విద్యుత్ శాఖ డీఈ శంకరయ్య, కౌన్సిలర్లు ఊట్కూరి వెంకటరెడ్డి, పూజిత శ్రీనివాస్, ఖయ్యుం బెగ్, యామ కవితా దయాకర్, ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్ బాబు, అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కట్టంగూర్



సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఎగుమతి, దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీలకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలో మురమురాల హమాలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ హమాలిలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. హమాలి కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి ప్రభుత్వం నుంచి 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, అన్ని రకాల హమాలీలకు పీఎఫ్, ఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కనీస వేతనం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంతో సంబంధం ఉన్న మార్కెట్ యార్డు సివిల్ సప్లై, బేవరేజెస్, ఎలక్ట్రిసిటీస్టోర్, ఎఫ్ సి ఐ, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ ఐఎల్ఓ తీర్మానం ప్రకారం 50 కిలోల మించిన బరువులను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడుగుంట్ల రామకృష్ణ, మురమురాల హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు యర్కల శ్రీనివాస్, ఐతగోని వెంకన్న, గుండు సత్యనారాయణ, కొంపల్లి సైదులు, నాగరాజు, కొండ్రాసి శంకర్, డెంకెల యాదయ్య, పొగుల నర్సింహ, గట్టిగొర్ల నర్సింహ, చెరుకు నాగరాజు, పలస సందీప్, నర్సింగ్, వెంకన్న, రెడ్డిపల్లి రాజు పాల్గొన్నారు.

ఉద్యమాలు నిర్మించడంలో సుగుణమ్మ పాత్ర ప్రత్యేకం

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజా సమస్యలపై ఉద్యమాల నిర్వహించడంలో కల్లు సుగుణమ్మ పాత్ర ప్రత్యేకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. సోమవారం పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో సుగుణమ్మ ప్రథమ వర్ధంతి సభ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుగుణమ్మ నకిరేకల్ ప్రాంతంలో మహిళల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించి పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషించిందని పేర్కొన్నారు. సారా ఉద్యమంలో ముందుండి పోరాటం నిర్వహించిందన్నారు. ఎంపీటీసీగా ఇన్‌చార్జి ఎంపీపీగా బాధితులు నిర్వర్తించారన్నారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుందని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ, అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా తాటికల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, యానాల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు మర్రి వెంకటయ్య, సుంకుమనమ్మ, కేతేపల్లి మండల కార్యదర్శి లూర్దు మారయ్య, చిన్నబోయిన నాగమణి, పన్నాల శశికళ, కొప్పుల అంజయ్య పుట్ట సత్తయ్య ఒంటెపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ, బుచ్చి రాములు, గింజల లక్ష్మి, ఏర్పుల తాజేశ్వర్ పాల్గొన్నారు.



ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మహిళా రైజర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ప్లాకార్డుతో నినాదాలు చేశారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య మాట్లాడుతూ మహిళా రేజర్లపై లైంగిక దాడులకు పాల్పడ్డ ఎంపీ భూషణ్‌ను అరెస్ట్ చేసి న్యాయం చేయాలన్నారు. రైజల్లు బహిరంగంగా లైంగిక దాడులు చేశారని చెబుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. మహిళల పట్ల మోడీకి ఏమాత్రం గౌరవం ఉందో రైజర్ల ఆందోళన బట్టి అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిటీఎఫ్ నాయకులు సోమయ్య, వెంకులు, శర్మన్న, జె.రాజు, రామయ్య, గణేష్, సాగర్, బిక్షమయ్య, అమృతయ్య, వెంకటేశ్వర్లు, సుదర్శన్, ఉదయ, ప్రభాకర్, హరి, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

●డీఈఓ బిక్షపతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఈఓ బిక్షపతి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా క్లీన్ హోం -గ్రీన్ హోమ్ కార్యక్రమాన్ని ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో ఇది నా చెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా తొలగించిన చెట్లకు బదులుగా జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆదిమల్ల మణి రాజును అభినందించారు. ఈ సందర్భంగా ఆదిమళ్ళ మణిరాజు మాట్లాడుతూ..అనువైన చోటులో మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాకర్స్ ఆధ్వర్యంలో...

ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో ఇది నా చెట్టు కార్యక్రమంలో భాగంగా నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వాకర్స్ అసోసియేషన్ సహకారంతో వాకర్స్ ట్రాక్ వెంబడి చనిపోయిన చెట్ల స్థానములో కొత్త మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, లింగయ్య, డాక్టర్ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి పసల శౌరయ్య, ఉపాధ్యక్షులు నిమ్మల బీమా అర్జున్‌రెడ్డి, కోశాధికారి కట్ట వెంకటరెడ్డి, పర్యావరణ ప్రేమికులు సురేష్‌గుప్తా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బండార్ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకన్న, శ్రీనివాసరావు, సోమిరెడ్డి, బిక్షం, సరళ, దాసు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ రంగంలో గణనీయమైన అభివృద్ధి

• ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత హుజూర్‌నగర్ నియోజకవర్గంలో విద్యుత్‌రంగంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం స్థానిక కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తలసరి విద్యుత్ పెరిగిందన్నారు.గతంలో వ్యవసాయరంగానికి పారిశ్రామిక గృహ వినియోగానికి సరిపోయే విధంగా విద్యుత్ సరఫరా ఉండేదని కాదన్నారు.నేడు 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు.రూ.473 కోట్ల నిధులతో నూతన సబ్‌స్టేషన్లు ట్రాన్స్‌ఫారాలు, కొత్తలైన్లు, నూతన స్తంభాలువంటివి ఏర్పాటు చేశామన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో 20 వేల కొత్త విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు.గతంలో 300 సబ్‌స్టేషన్లు ఉండగా ప్రస్తుతం 470 ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.48000 ఫ్రీ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారన్నారు. రైతులు ప్రస్తుతం 24 గంటలు విద్యుత్ సరఫరా అవుతున్నందున రైతులుమోటర్లకు బిగించిన ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గపరిధిలో అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోను గణనీయమైన అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ వెంకటకృష్ణయ్య, ఏ డీఈ సక్రునాయక్, ఏఈ రాంప్రసాద్,ఎంపీపీ గూడెపు శ్రీనివాస్,జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, గరిడేపల్లి జెడ్పీటీసీ,నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



విద్యుత్‌రంగంలో విప్లవాత్మక మార్పులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు సాధించిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం పట్టణంలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్‌హాల్‌లో జరిగిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం పాల్గొని మాట్లాడారు.60 ఏండ్ల పరిపాలనలో ఏ ఒక్క ప్రభుత్వమూ విద్యుత్ సమస్యను పరిష్కరించ లేదని గుర్తు చేశారు.తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకార బంధురమవుతుందని, తీగెల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని సమైక్య పాలకులు ఎద్దేవా చేశారన్నారు. శాపనార్థాలు పెట్టారు. కానీ, వారి అంచనాలను తలకిందులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్‌రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిందన్నారు.వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఏకైకరాష్ట్రం తెలంగాణ అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, విద్యుత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సహకారసంఘాలతో రైతులకు ఎంతో మేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

సహకార సంఘాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని,వాటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు.ఏప్రిల్,మే నెలలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాపార లావాదేవీలను ఆమోదించామన్నారు.ఈ యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తుంగతుర్తి,వెలుగుపల్లి,అన్నారంలలో ఏర్పాటు చేసిన 3 ధాన్యం కొనుగోలుకేంద్రాల ద్వారా మొత్తం 95 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.కొనుగోలుకేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని సేకరించినందుకు సొసైటీ సిబ్బందికి ప్రత్యేకఅభినందనలు తెలిపారు.ప్రస్తుతం సొసైటీలో యూరియా 10-26-26,20-20-013 ఎరువుల బస్తాలు,జీలుగా 30 కేజీల బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కావాల్సిన రైతులు సొసైటీలో సంప్రదించి కొనుగోలు చేయాలన్నారు.ఈ సమావేశంలో వైస్‌చైర్మెన్ మోడం శ్రీలతఉపేందర్,సీఈఓ వెంకటేశ్వర్లు,డీసీసీబీ మేనేజర్‌యాదగిరి,అసిస్టెంట్‌మేనేజర్ ప్రశాంత్,డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మజీద్,భిక్షం రెడ్డి,రామనర్సమ్మ, ఈదయ్య, పూలమ్మ, యాకయ్య, రవీందర్‌రెడ్డి, చాంప్లానాయక్, సొసైటీ సిబ్బంది యాదగిరి,మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-సూర్యాపేట

మానవ మనుగడ ఉన్నంత కాలం పర్యావరణ పరిరక్షణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక సద్దులచెరువు టాంక్ బండ్ వద్ద గ్రీన్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ రూపొందించిన పర్యావరణ సూక్తులతో కూడిన ఇకో క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలు ఎన్నో చట్టాలను , ఆంక్షలను తీసుకువస్తున్నయన్నారు.నిషేధాల కంటే, నిరంతరం చైత్యనపరచడం ద్వారానే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు.పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తున్న గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ సేవలను ఆయన కొనియాడారు. సూర్యాపేట ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ సభ్యులకు, వారికి సహకరించిన సుధాకర్ పీవీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీవైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నాగారం: మండలపరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన మిట్టపల్లి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ సందర్భంగా స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు తరాల ఆంజనేయులు, వెంకన్న, బుర్రవీరయ్య కాటి ఆంజనేయులు, మహంకాళి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై పంపిణీకి జీలుగు విత్తనాలు సిద్ధం

కోదాడరూరల్:రాయితీపై పంపిణీకి జిలుగు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు, ఏవో రజిని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతులు ఆధార్‌కార్డు, పట్టాదార్ పాసుబుక్ జీరాక్స్ తీసుకొని కోదాడ పీఏసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.పంపిణీకి సిద్ధంగా ఉన్న జీలుగులు 30 కేజీల జీలుగు విత్తనాల బస్తా రూ.2047.50 కాగా ప్రభుత్వం సబ్సిడీ రూ.1568.80 పోను రైతు రూ.842.70 చెల్లించాలన్నారు.



పోడుభూములన్నింటికి పట్టాలివ్వాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని పోడు భూము రైతులందరికి పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం ఆయన గిరిజన రైతులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ మండలంలో 2700 ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం 37 మందికి మాత్రమే పట్టాలిచ్చేందుకు సిద్ధం చేశారన్నారు.సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలివ్వాలని కోరారు.ఈసమావేశంలో తెలంగాణ గిరిజనసంఘం రాష్ట్ర నాయకులు భూక్యాపాండునాయక్, జిల్లా అధ్యక్షులు మాలోతుబాలునాయక్, రూపావత్ వాలీబాయి, వినోద్‌నాయక్, శంభయ్యనాయక్, స్వామినాయక్, రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

దేవాలయాలు, బడులను రాజకీయం చేయెుద్దు

• మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

దేవాలయాలను,బడులను రాజకీయం చేయెుద్దని మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పనూతల



వంశం వారు 900 ఎకరాల భూమిని అందజేశారని, ఈ భూమిలో ఆనాటి నుండి నేటి వరకు కౌలురైతులు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు.ఈ భూమి పట్టాలను రైతులకు ఇవ్వాలని కోరారు.ఆలయఅభివృద్ధిని ఇంకా జరగాలని సూచించారు.చైర్మెన్‌ను నియమించడమే కాకుండా దేవాలయ కమిటీని గ్రామంలోని అన్ని కుల, మత రాజకీయ వర్గ బేధం లేకుండా అందరూ కలిసి కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.తద్వారా లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం ఇంకా అభివృద్ధి చెందుతుందని సూచించారు.పూర్వం నుండి ఆలయానికి నిర్మాణానికి అనేకమంది దాతలు సహకరించాలని, వారి పేర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు .అదేవిధంగా ఆలయ దాతల పేర్లను శిలాఫలకాలను, దేవాలయ నిర్మాణానికి ఇచ్చిన దాతల పేర్లను ఆలయ ఆవరణలో కాకుండా బయట ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, వేణారెడ్డి, అనురాధ,గుడిపాటినర్సయ్య, సూర్యాపేట టౌన్ అధ్యక్షులు అజిత్‌అలీ, మండలఅధ్యక్షులు మోరపాక సత్యం,మాజీజెడ్పీటీసీ కోరపెడత ఐలయ్య, మాజీ ఎంపీటీసీ నర్సింగ శ్రీనివాస్,బైరబోయిన మహారాజు, సైదులు, దాసరిసోమయ్య పాల్గొన్నారు.

దళితబంధులో రూ.5 కోట్లకు పైగా అవనీతి



నవతెలంగాణ-కోదాడరూరల్

దళితబంధు పథకం ద్వారా దళితులను దోచుకున్నారని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.గుడిబండ గ్రామానికి చెందిన దళితబంధు బాధితులతో కలిసి మాట్లాడారు.మండలం గుడిబండ గ్రామంలో దళితబంధులో అవినీతి జరిగిందని, అప్పుడు ఉన్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేసినా సమగ్ర విచారణ జరపకుండా అధికార పార్టీ నాయకులు అధికారులతో కలిసి అక్రమాలకు తెరలేపారన్నారు.దళిత బంధులో జరిగిన అవినీతి గురించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.8 నెలల కింద గ్రామగ్రామాన తిరుగుతున్న సమయంలో దళితబంధులో అక్రమాలు జరుగుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు.అక్రమాలకు పాల్పడ్డ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా ప్రమోషన్ ఇచ్చారేమోనని ఆశ్చర్యం వ్యక్తం చేశ్వారు.గ్రామంలో దళితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎదురు తిరిగితే దాడులు చేస్తున్నారన్నారు.దళితబంధులో 50శాతం వాటా దళితుల వద్ద తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు.గుడిబండ గ్రామంలో దళిత బంధు పథకంలో రూ.5 కోట్ల వరకు అవినీతి జరిగిందన్నారు.దళితులకు వచ్చిన పశువులను,ఇతర సామగ్రిని తీసుకెళ్లడం దురదృష్టకరమన్నారు.పోలీసులు యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు తొత్తుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయం జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు.బాధితులు మాట్లాడుతూ దళిత బంధు పథకం ద్వారా వచ్చిన వాటిలో రూ.2 లక్షలు కట్టాలని ఎంపీపీ అనుచరులు బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలీం, నాగేషు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముందుగానే పథకం ప్రకారం అగ్రిమెంట్లు రాయించుకుని ఫోర్జరీ సంతకాలు పెట్టి డబ్బులు కాజేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమకు న్యాయం చేయాలని వాపోయారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి,మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి,రేపూరి వెంకటాచారి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, రజనీకాంత్, కౌన్సిలర్లు కందులకోటేశ్వరరావు, గంధంయాదగిరి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎంపీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ దేవత జాతర కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెంచికలదిన్నె గ్రామస్తులు మహిళలు కోలాటాలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవుల కులదైవం గంగమ్మ పండుగ జరుపుకోవడం, తాను ఈ కార్యక్రమానికి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొనతం చిన్నవెంకటరెడ్డి ,పాలకవీడు ఎంపీపీ గోపాల్‌నాయక్, మండలనాయకులు కృష్ణయ్య, తోటశ్రీను, పెంచికల్‌దిన్న గ్రామకమిటీ అధ్యక్షులు నాగరాజు, ఉప సర్పంచ్ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు సైదులు,రామకృష్ణ, పెండెం సైదులు, లింగయ్య, హరిబాబు, కౌన్సిలర్ ప్రకాశ్, పీఏసీఎస్ డైరెక్టర్లు



సురేష్‌రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,నాయకులు రాచకొండ అజయ్, పాండునాయక్, మచ్చ శ్రీను, జంగిలి వెంకటేశ్వర్లు,గజ్జెల కోటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 10వ తేదీన హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించే జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ అన్నారు.సోమవారం కోర్టు ప్రాంగణంలో విలేకర్లతో మాట్లాడారు.అన్ని క్రిమినల్,సివిల్ దావాలు, బ్యాంకు కేసులు ,కుటుంబవివాదాల కేసులు, లిటిగేషన్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు.కేసులు రాజీ చేసుకోవడం వల్ల ఇరుపక్షాలలో శత్రుత్వ వైఖరి పోయి మంచివాతావరణం పెంపొందుతుందన్నారు.జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్ మాట్లాడుతూ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో 8వేల కేసులు పెండింగులో ఉన్నాయన్నారు వీటిలో లోక్‌అదాలత్‌లో రాజీ పడటానికి అర్హత ఉన్న కేసులు ఎక్కువగా ఉన్నాయన్నారు.కేసులు పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకుసమయము డబ్బు వృథా కాకుండా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమాలు వీఆర్వో కాలువ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండలంలోని వెలిశాల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చల్లగుండ సోమయ్య అన్నారు.సోమవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో . విశాలమైన తరగతి గదులు, చక్కటి ప్యూరిఫైడ్‌వాటర్, మధ్యాహ్న భోజనం, ప్రతి పిల్లవాడికి రెండు జతలబట్టలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు ఈ.ఎల్లమ్మ, ఎం.అనితకుమారి, ఎస్‌ఎంసీ వైస్ చైర్మెన్ ఏపూరి ధనమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు ఏపూరి



కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మూసీప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడం సంతోషదాయకం

నవతెలంగాణ-సూర్యాపేట

నెలరోజులుగా హైదరాబాద్‌లో కురిసిన వర్షాల మూలంగా మూసీప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడం రైతాంగానికి ఎంతో ఉపయోగం జరుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతిఏడాది సెప్టెంబర్,అక్టోబర్ నెలలో పూర్తిస్థాయిలో నిండి రెండో పంటకు నీరందే పరిస్థితి గతంలో ఉండేదన్నారు.ఈ ఏడాది జూన్ మొదటివారంలోనే పూర్తిస్థాయిలో నిండడం వల్ల మూసీ ఆయకట్టు ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.గతంలో పూర్తిస్థాయిలో నిండినప్పటికీ లీకేజీల కారణంగా నీరు వృథా అయ్యి రైతాంగానికి సరిపడా సాగునీరందకపోయేదన్నారు.లీకేజీలను అరికట్టడం వల్ల ప్రాజెక్టులోకి వచ్చిన నీరు వృథా కాకుండా రైతాంగానికి రెండుపంటలకు సాగునీరు సమృద్ధిగా అందే అవకాశం ఏర్పడిందన్నారు.



పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

నవతెలంగాణ-తుంగతుర్తి

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ అన్నారు.సోమవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని రామాలయం ఆవరణంలో మొక్కలు నాటి మాట్లాడారు.ఈ మేరకు ప్రకృతిని ప్రేమించండి.. పర్యావరణాన్ని రక్షించండి అంటూ భావితరాల భవిష్యత్ కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.మొక్కలు పెంచడం వలన వాతావరణంలో ఆక్సిజన్ సమస్థాయిలో ఉంటుందన్నారు.వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పోతరాజు సురేష్, సతీష్, నాగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మిట్టగూడెంలో గోదాముల నిర్మాణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం వేపలసింగారం ద్వారా మిట్టగూడెంలో 500 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ గోదాం నిర్మాణానికి సోమవారం సంఘం అధ్యక్షులు ఊరే రాధాకృష్ణరావు శంకుస్థాపన చేశారు.గోదాముకు నాబార్డు వారి నిధులతో నల్లగొండ జిల్లా సహకార కేంద్రబ్యాంకు , తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు వారి ఆర్థికసాయంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సబ్సిడీ (ఏఐఎంస్కీమ్), వడ్డీ రాయితీ (ఏఐఎఫ్ స్కీమ్) ద్వారా ఇట్టి గోదామును నిర్మిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముడం గోపిరెడ్డి, అన్నెం శిరీష కొండారెడ్డి, సంఘం కార్యదర్శి చీకూరి లింగయ్య, సంఘ డైరెక్టర్లు చిలికేశ్వరనాగరాజు, నాగిరెడ్డి, జ్యోజిరెడ్డి,మాసిరెడ్డి, వెంకటరెడ్డి, పాలబిందెల రవి, సారెడ్డి, సీతారామరెడ్డి, బూచిపల్లి మల్లారెడ్డి, చక్కర వీరమోహన్‌రెడ్డి, నందిగామ వెంకటేశ్వర్లు, మాలోతు శంకర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వెంకటమ్మ కుమారి, మాజీ సంఘం అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ కదిరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఏడాదిపాటు జైలుశిక్ష

నవతెలంగాణ-తుంగతుర్తి

దొంగతనం కేసులో నిందితుడికి ఏడాదిపాటు జైలుశిక్ష విధిస్తూ జూనియర్ సివిల్‌జడ్జి రాచర్ల శాలిని సోమవారం తీర్పునిచ్చారు.వివరాల్లోకెళ్తే...మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన మామిడి శ్రీకాంత్ 2022 నవంబర్‌లో తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన మూలవెంకట్‌రెడ్డి, గుండా నవీన్ ఇండ్లలో గ్యాస్ సిలిండర్ల చోరీలకు పాల్పడ్డాడు.దీంతో అప్పటి ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఈ మేరకు చోరీ రుజువు కావడంతో సంవత్సరం కాలం పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.



నిత్యం కోతల నుండి నిరంతరం వెలుగులకు

నాగారం :ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ నిత్యం కోతల నుండి నేడు తెలంగాణ రాష్ట్రంలో నిరంతరం వెలుగులు విరజిలుతున్నాయని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని 132/32 కేవీ సబ్‌స్టేషన్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు.రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్‌రంగంలో ఎవరూ ఊహించని ప్రగతి సాధించిందన్నారు.రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా,ఉచితవిద్యుత్, సాగునీరందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుంటకండ్ల రామచంద్రారెడ్డి, డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, విద్యుత్ డీఈలు శ్రీనివాస్,రాజశేఖర్, ఏడీలు శ్రీనివాస్, అరుణ్ కాంత్, ఏఈ మహేందర్‌కుమార్, ఎంపీపీ కూరం మణివెంకన్న, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి,వైస్‌చైర్మెన్‌యారాల రాంరెడ్డి, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీవో శోభారాణి, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, జెడ్పీటీసీలు దావుల వీరప్రసాద్,కందాల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



యువత స్వయం ఉపాధిఅవకాశాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని ద్వారకుంట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దాసరి వీరబాబు నిర్వహిస్తున్న మొబైల్ క్యాంటీన్, కిరాణా దుకాణాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఉన్న గ్రామంలోనే సొంత వ్యాపారం నిర్వహించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీచైర్మెన్ ముత్తవరపు రమేష్, కూచిపూడి సర్పంచ్, మండల ప్రధానకార్యదర్శి శెట్టి సురేష్‌నాయుడు, బీఆర్‌ఎస్ మండల నాయకులు జాలా శ్రీను, గద్దెనరేందర్, బూరెల కర్నాకర్, బీమాలబ్రహ్మం, పత్తిపాక రాము, పత్తిపాక రామ్మూర్తి,ముట్టినేనిరాజమల్లు, చౌడం హనుమంతరావు, చౌడం వెంకటరామయ్య, పాలకి సురేష్, గద్దల వెంకటేశ్వర్లు, వెంకటయ్య, లక్ష్మీనర్సయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
మంగళవారం 06 జూన్ 2023



24 గంటలు నాణ్యమైన విద్యుత్

• జెడ్పీహెచ్ఎస్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి

రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యుత్ సరఫరా లో భాగంగా సంస్కరణలు తీసుకురావడంతో ప్రజలకు వ్యవసాయం పరిశ్రమలకు వ్యాపార వాణిజ్య సంస్థలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్అందిస్తున్నారని జిల్లా పరిషత్ జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తెలిపారు. సోమవారం రాయగిరి లోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2014 సంవత్సరానికి ముందు విద్యుత్ వ్యవస్థ, రాష్ట్రం సాధించుకున్న తర్వాత విద్యుత్ రంగంలో చేపట్టిన విద్యుత్ సంస్కరణలు, సరఫరా, వినియోగం పట్ల డాక్యుమెంటరీ ని ప్రదర్శించారు. తొలుత జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి అయిన జిల్లా మంత్రి సహకారంతో విద్యుత్ రంగంలో ఎంతో ప్రగతి సాధించడం జరిగిందని అన్నారు. 2014 తరువాత విద్యుత్ తలసరి వినియోగం రెట్టింపు అయ్యిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని నాణ్యమైన ఉచిత విద్యుత్, అన్ని వర్గాల వారికి విద్యుత్ రాయితీలు అందిస్తున్నదని అన్నారు. 2014 ముందు పరిశ్రమలకు పవర్ హాలిడే, పవర్ కట్ ఉండేదని, అలాంటి పరిస్థితులు దాటి పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందుతున్నదంటే దాని ఘనత ముఖ్యమంత్రిదేనని, తెలిపారు. జిల్లా కలెక్టరు పమేలా సత్పతి మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగిందని, కనెక్షన్లు పెరిగాయని, అలాగే ప్రభుత్వం అన్ని రంగాలలో రాయితీ, సబ్సిడీలు అందిస్తున్నదని తెలిపారు. రైతాంగానికి కల్పిస్తున్న ఉచిత విద్యుత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా చైర్మన్ అమరేందర్, జిల్లా ట్రాన్స్ కో సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీనాథ్, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, రైతులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యుత్ రంగం డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

అండర్ పాస్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు ప్రాంత ప్రజల సౌకర్యార్థం రైల్వే గేట్ ఆవరణలో నిర్మించాల్సిన అండర్ పాస్ నిర్మాణం, ప్రభుత్వం సకాలంలో పూర్తి చేయలని ఆలేరు మాజీ శాసనసభ్యులు జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ కుడుదల నగేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ పాస్ నిర్మాణాన్ని 100 రోజుల్లో పూర్తి చేయాలని, కాలయాపన చేస్తే ఆలేరు ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి దశలవారీగా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలనే ఏకం చేసి ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

దోపిడీ వ్యవస్థ కూల్చివేతతోనే సమ సమాజ నిర్మాణం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



దోపిడీ వ్యవస్థ కూల్చివేతతోనే సమ సమాజం నిర్మించబడు తుందని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్దన్ అన్నారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్‌తో కలసి ఆయన మాట్లాడుతూనేడు పాలకులు అవలంబిస్తున్న తప్పుడు విధానాల వల్ల ప్రజలు,రైతాంగం,కార్మిక వర్గం,నిరుద్యోగులు,ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బర్మ బాబు, జిల్లా నాయకులుపిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి,పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, జిల్లా నాయకురాలు పద్మ శశిరేఖ, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు తమ్మడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఎగ్జామ్‌ను రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి



రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆశాలకు ఎగ్జామ్ నిర్వహించే పద్ధతిని రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోపోచంపల్లి మెడికల్ ఆఫీసర్ యాదగిరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఆసుపత్రిలలో డెలివరీ చేయడం ద్వారా మత శిశు మరణాల ను తగ్గించడంలో ఆశ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఇంకా అనేక ఆరోగ్య సేవలను ప్రజలకు ఆశా వర్కర్లు నిరంతరం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బుగ్గ లక్ష్మయ్య శివ పాల్గొన్నారు .



ఆలేరు టౌన్: ఆశ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని , కనీస వేతనాలు 18 వేల రూపాయలు చెల్లించాలని శ్రామిక మహిళ రాష్ట్ర నాయకురాలు బోడభాగ్య, సీఐటీయూ మండల కన్వీనర్ మోరిగాడి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఆలేరు ప్రభుత్వాసుపత్రిలో, కమ్యూనిటీ హెల్త్ డైరెక్టర్ కి మెమోరాండం అందజేశారు.ఈ నెల 12న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఆసుపత్రిలో డెలివరీలు చేయడం ద్వారా మాత శిశు మరణాలను తగ్గించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర వహిస్తున్నారని తెలిపారు.



భువనగిరిరూరల్ :ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దు చేయాలని కనీస వేతనం నిర్ణయించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఉన్న అర్బన్ హెల్త్ సూపరింటెండెంట్‌కు, భువనగిరి మండలం పరిధిలో ఉన్న బొల్లెపల్లి పీహెచ్‌సీ సూపరింటెండెంట్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆ సంఘం నాయకులు మాయ కృష్ణ మాట్లాడుతూ అనేక సంవత్సరాల కాలం నుంచి పట్టణాల లో గ్రామాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటింటికి తిరుగుతూ అనేక రకాలైన వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. వెంటనే కనీస వేతనం నిర్ణయించాలని ,ఎగ్జామ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రదాన కార్యదర్శి కసగోని లలిత, జిల్లా నాయకులు రంగ సంతోష, నాయకులు జమున, పుష్ప, మంజుల, కల్పన, శోభ, అరుణ, లక్ష్మి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చౌటుప్పల్



ఢిల్లీలో 41రోజులుగా మహిళా క్రీడాకారిణులు నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ ఢిల్లీ నడిబొడ్డున జంతర్ మంతర్ వద్ద 41 రోజులుగా మహిళా క్రీడాకారిణులు నిరసన ప్రదర్శన, ధర్నాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళా క్రీడాకారిణులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరన్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ, నాయకులు ఆదిమూలం నందీశ్వర్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య ఎర్ర ఉషయ్య, బొడ్డు అంజిరెడ్డి, చప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బోరెం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి మండల విద్యా శాఖాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ అత్యధికంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా 20న నిర్వహించే విద్యా దినోత్సవాన్ని,అందరిని భాగస్వామ్యం చేయాలని,వారి సహకారంతో పాఠశాలలను సుందరంగా తోరణాలతో,పండుగ వాతావరణం ఉట్టిపడేలా అలంకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత , మండల విద్యాధికారి కృష్ణ ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణహితంపై అవగాహన కలిగి ఉండాలి

• కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - భువనగిరి



పర్యావరణహిత జీవనశైలిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వరకు సాగిన పర్యావరణ హిత జీవన శైలిపై నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మొక్కలు నరకొద్దని, నిషేధిత ప్లాస్టిక్ వినియోగించవద్దని, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గిద్దామని, ఇంధన వనరులను పొదుపుగా వినియోగించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుదామనే నినాదాలతో నిర్వహించిన ర్యాలీలో జాబ్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలు, యువకులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాల సంరక్షక సదన్ లోని చిన్నారులు మొక్కల యొక్క ఔన్నత్యాన్ని తెలియచేసే కార్యక్రమాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కాలుష్య నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భావి తరాలకు మంచి వాతావరణం కల్పించే కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రాణికోటి జీవనశైలికి ఉపయోగపడే సరక్షిత నీరు, గాలి సద్వినియోగానికి పాటుపడాలన్నారు. మొక్కల సంరక్షణపై అధిక శ్రద్ధ కనబరచాలని, అవసరమైన మేరకే తాగునీరు, విద్యుత్ వినియోగించుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులను క్రమంగా తగ్గిస్తూ క్లాత్ వస్తువులను వినియోగించాలని, పేపర్ వినియోగంలో పొదుపు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్. కృష్ణారెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, ఎస్.సి. కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, కాలుష్య నివారణ మండలి అధికారి సజీనా, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి సవిత, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా యువజన అధికారి ధనంజయ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై పెట్టాలి



•కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం రావి నారాయణరెడ్డి 116వ జయంతి సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆయన స్థూపం వద్ద ఆయన పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి గొప్ప పోరాటయోధుడని, ఆయన ఆశయాల కోసం మనమందరం కలిసి పని చేయాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సముదాయానికి నారాయణ రెడ్డి పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, నాయకులు పుట్ట రమేష్, బద్దము వెంకటరెడ్డి, పెరుబుద్దిన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోట పెద్ద స్వామి, నాయకులు ఎల్లంల జంగయ్య యాదవ్, పాశం శివానంద్, వీరస్వామి గౌడ్, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, పకీరు కొండల్ రెడ్డి, చుక్క స్వామి, మైలారం వెంకటేష్, పాక వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాసేవకుడు బీర్ల ఐలయ్యను గెలిపించుకుందాం

•బీర్ల ఫౌండేషన్ మండల ఇన్‌చార్జి ఉప్పలయ్య గౌడ్

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం





ఎలాంటి పదవులు లేకున్నా ఆలేరు నియోజకవర్గం లోని ప్రజలకు ఆపద వచ్చిందంటే తానున్నానంటూ వచ్చి ఆపద సమయంలో ఆదుకునే ప్రజాసేవకుడు బీర్ల ఫౌండేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బీర్ల ఐలయ్యను 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఆలేరు ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిసాధించుకుందామని ఆత్మకూరు మండల బీర్ల ఫౌండేషన్ ఇన్‌చార్జ్,ఆ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్యకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బీర్ల ఫౌండేషన్ ద్వారా ఉచితంగా నాలుగు అంబులెన్సులను ఏర్పాటు చేశారన్నారు. కరోనాసమయంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో కరోనా బాధితులకు ఫౌండేషన్ ద్వారా ఇంటింటికి నిత్యావసర సరుకులను అందజేశారని తెలిపారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యం చేసిన వైద్య సిబ్బందిని, పారిశుద్ధ కార్మికులను, జర్నలిస్టులను బీర్ల ఐలయ్య ఘనంగా సత్కరించారని తెలిపారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆత్మకూరు మండలంలోని 16 గ్రామలల్లో ఉచితంగా వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేసి మండలంలో సుమారుగా 20 వేల వాటర్ క్యాన్లను పంపిణీ చేశామని అన్నారు. మండలంలోని కొరటికల్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి కుంట్ల మల్లయ్య కుటుంబానికి ఇంటిని నిర్మించినట్లు తెలిపారు. శుభకార్యాలు , ఆపద సమయాల్లో మండలంలో సుమారు 500 ల కుటుంబాలకు ఆర్థిక సాయంతోపాటు మండలం లోని వివిధ గ్రామాల్లోగ్రామదేవతల, కులదేవతల పండుగలకు విరాలను అందజేసినట్టు తెలిపారు. నాయీ బ్రాహ్మణులకు కటింగ్ అండ్ షేవింగ్ కిట్లు, యువతకు స్పోర్ట్స్ కిట్స్,ఆడపిల్లలు ఆర్థికంగా ఎదగాలని కుట్టుమిషన్లు పంపిణీ చేసామని ఆయన అన్నారు.తల్లి తండ్రి లేని పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేయడంజరిగిందని ఆయన తెలిపారు. ఆలేరు నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఎటువంటి పదవులు లేకున్నా బీర్ల ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా ప్రజల కష్టాలను తీరుస్తున్న ప్రజాసేవకుడు బీర్ల ఐలయ్యను రానున్న ఎన్నికలలో ఆలేరుఎమ్మెల్యేగాగెలిపించుకొని ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి సాధించుకుందామని, బీర్ల ఐలయ్య 2024లో జరుపుకునే జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే పదవిని కానుకగా ఇవ్వవలసిందిగా నియోజకవర్గ ప్రజలను కోరారు.

ఉపాధి హామీ కూలీలపెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

•8న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

•ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కమిటీ పిలుపు

నవతెలంగాణ - భువనగిరి



జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, పథకాన్ని ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం లోని బీజేపీ ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా చట్ట పరిరక్షణ కోసం ఈ నెల 8న జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కే.ఎం. యు) జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు సంయుక్త సమావేశంలో పిలుపునిచ్చినారు. సోమవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన సంయుక్త సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకం నిధులు కోత విధించడం దుర్మార్గమన్నారు.కూలీలు చేసిన పనికి వారం రోజులలో చెల్లించాల్సిన వెతనాలు ఆరు నెలలైన వెతనాలు చెల్లించకుండ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారన్నారని, సమ్మర్ అలవెన్స్ కూడా చెల్లించడం లెదన్నారు. చేసిన పనికి చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా అరకొర ఇస్తున్నారని విమర్శించారు.కూలీల పని దినాలను తగ్గించడం కోసం కొత్త విధానాలను ముందుకు తీసుకొస్తున్నారని,కూలీల జాబు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్లను లింక్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది. పని ప్రదేశంలో ఉదయం 7 గంటలకు సాయంత్రం 5 గంటలకు రెండుసార్లు ఫోటోలు దిగి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని చెప్పేదాన్ని మరియు ఈ కొత్త విధానాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం వారం వారం బ్లూ ఫాం, పేస్లిప్పు ఇవ్వాలి, పని ప్రదేశంలో నీడకు టెంటు, తాగడానికి మంచినీళ్లు, మెడికల్ కిట్టు, సమ్మర్ అలవెన్స్, లోకల్ ఆటో చార్జీలను ఇవ్వాలని, ప్రతి సంవత్సరం కూలీలకు ఇవ్వాల్సిన తట్ట, పార, గడ్డపార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, పని చూపని దగ్గర జాబ్‌కార్డుదారులకు చట్ట ప్రకారం నిరుద్యోగబృతి చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నిర్వహిస్తున్న ఈ ధర్నాలో ఉపాధి హామీ కూలీలు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పరీక్షను రద్దు చేయాలి



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

కనీస వేతనం నెలకు రూ.18లు ఇవ్వాలని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆశా వర్కర్స్ యూనియన్ మండల సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాదారు.ఆశాలచే ప్రభుత్వము పది ఏండ్ల నుండి వెట్టి చేస్తుందన్నారు.ఆశాలకు కనీస వేతనం నెలకు రూ.18వేలు ఇవ్వాలని గత పది సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వ మాత్రం పనికి తగ్గ పారితోషకం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వము కొత్తగా ఆశలకు పరీక్ష పెట్టాలనుకోవడం దారుణ మన్నారు.కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసి ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా గుర్తింపు పొందినప్పటికీ కరోనా కాలంలో ఇవ్వవలసిన 6నెలల ఇన్సెంటివ్ ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. పోరాటాలను పక్కదారి పట్టించే విధంగా కొంతమంది యూనియన్ ముసుగులో ప్రభుత్వాలకు ఊడిగం చేసే పనిలో పడ్డారన్నారు ఇకనైనా పాలకవర్గాలకు తాబేదారులుగా ఉండే పద్ధతులు మానుకోవాలని ఆశాల కోసం జరిగే పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. పారిజాత అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో దోర్నాల ధనలక్ష్మి, రాచకొండ నాగమణి, చింతకాయల జంగమ్మ, వెలిజాల శోభ,దంతుల సరిత,సురివి లావణ్య,మెరుగు గనిలా,మల్లెపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరి దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే

ఆలేరురూరల్: మండలంలోని కొల్లూరు గ్రామంలో గాజుల చంద్రయ్య తండ్రి గాజుల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన దశదినకర్మకు సోమవారం ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకట పాపిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కోరికొప్పుల కృష్ణయ్య ,పాల సెంటర్ డైరెక్టర్ గంగరాజు రామకృష్ణ, దార సురేష్ ,మండల యువజన విభాగం అధ్యక్షులు ఐలి కృష్ణ ,నాయకులు మల్లికార్జున్ లింగం తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాల దరఖాస్తుకు 11 వరకు అవకాశం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2023, ఏప్రిల్ లో 10వ, తరగతి ఉత్తీర్ణులై జీపీఏ 7 గ్రేడ్ పైబడి లేదా సమానంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, వికలాంగుల విద్యార్థుల నుండి 2023-24కు గాను కార్పొరేట్ కళాశాల యందు అడ్మిషన్ కోసం చివరి 11 వరకు పొడిగించినట్టు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఆ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ యందు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము సంప్రదించాలని కోరారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని పాలెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, గొర్రెల మేకల పెంపకదారుల కర్పొరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఓఎస్‌డి కళ్యాణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి ధైద రవీందర్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏకుల కవిత విజయ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఆమనగంటి శేషగిరిరావు అన్నారు.ఎగువనుంచి భారీగా వరద నీరు వచ్చి మూసీ ప్రాజెక్టులో చేరడంతో నదిలో నీటిమట్టం పెరిగడంతో సోమవారం 644.60 అడుగుల లెవల్‌కు వాటర్ చేరిందన్నారు.ఇంకా ఇన్‌ఫ్లో కొనసాగుతోందన్నారు.ప్రస్తుతం 243.16 క్యూసెక్కుల నీరొచ్చి చేరుతుండడంతో అధికారులు దిగువకు నీటిని విడుదల చేశారని తెలిపారు.మూసీకి పరివాహక ప్రాంతాలైన అనాజీపురం, అనంతారం, దోసపహాడ్,నాగులపహాడ్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మానవులు, పశువులు వాగులోకి దిగొద్దని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రతినిధులు గ్రామస్తులను అప్రమత్తం చేయాలన్నారు.

నాగిళ్ల మారయ్యకు దళిత రత్న

నవతెలంగాణ-మర్రిగూడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాదులో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత రత్న అవార్డుల కార్యక్రమంలో మర్రిగూడ మండలం చర్లగూడెం గ్రామానికి చెందిన మాలమహానాడు మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య దళిత రత్న అవార్డుకు ఎన్నికయ్యారు. అంబేద్కర్ ఐడియాలజీ, రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియజేయడం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని అంబేద్కర్ ఉత్సవ కమిటీ తనను అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాలు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, స్వర్ణలత, పల్లవి, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం పోతునూరు గ్రామంలో రామాలయ దేవస్థాన ప్రారంభోత్సవం, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టబోయిన గురువయ్యయాదవ్-వనజ దంపతులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు కలిసి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ కమిటీ కట్టబోయిన దంపతులను ఘనంగా సన్మానించారు.

విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న శాసన మండలి చైర్మెన్ గుత్తా

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పోతునూరు గ్రామంలో సీతా రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మెన్ గుండెబోయిన శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ పొందిల్ల శ్రీను, మండల యూత్ అధ్యక్షుడు మెండె సైదులు, ఉప సర్పంచ్ పెండ్యాల లక్ష్మి, నాయకులు పెండ్యాల కొండలరావు, గుండెబోయిన జంగయ్య, కొమరయ్య, తుమ్మ శ్రీనివాస్, జనార్దన్ రావు, దున్న వెంకటయ్య, సంతోష్‌రావు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పోటీ పడాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కోల్ ముంతల్ పహాడ్ గ్రామానికి చెందిన ముదిగొండ ముఖేష్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2023 సీఎం కప్ క్రీడా పోటీల్లో బాక్సింగ్ విభాగంలో పోటీపడి రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడంతో సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ ముఖేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖేష్ లాగానే వివిధ క్రీడల్లో విద్యార్థులు పోటీపడి పతకాలు సాధించాలన్నారు. ముఖేష్ క్రీడా నైపుణ్యం మెరుగుపరుచుకునేందుకు తమవంతు సహాయంగా ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. వీరి వెంట వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, భాస్కర్, మంగ్యా నాయక్, ఖదీర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగమే కీలకం

- శాశ్వతంగా విద్యుత్ సమస్య పరిష్కారం కోసం కొత్త పవర్ ప్లాంట్
- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ ప్రధాన పాత్ర వహిస్తుందని, శాశ్వతంగా విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటల కరెంట్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. సోమవారం పట్టణంలో సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అరవై ఏండ్ల పరిపాలనలో ఏ ఒక్క ప్రభుత్వమూ విద్యుత్తు సమస్యను పరిష్కరించ లేదని గుర్తు చేశారు. వారి అంచనాలను తలక్రిందులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్తు రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిందని తెలిపారు. వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఆర్డీఓ గోపిరాం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీలు మాధవరం సునీత జనార్దన్‌రావు, వంగల ప్రతాప్‌రెడ్డి, బాణావత్ పద్మహన్మనాయక్, దూదిపాల రేఖారెడ్డి, జడ్పీటీసీలు కంకణాల ప్రవీణావెంకటరెడ్డి, కేతవత్ బాలునాయక్, విద్యుత్ డీఈఈ శ్రీనివాస్, ఏడీఈ సైదులు, పీఏసీఎస్ చైర్మెన్ వెలుగురి వల్లపురెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, కేసాని లింగారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీలు చింతపల్లి సుభాష్, ఆరేకంటి ముత్యాలమ్మ రాములు, గోరేటి పుల్లమ్మ సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొండేటి మల్లారెడ్డి, నేనావత్ శ్రీను, మునగాల అంజిరెడ్డి, వివిధ మండలాల ఏఈలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భోజనాలు లేక వినియోగదారులు ఇబ్బందులు

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ ప్రగతిపై జరిగిన సమావేశానికి వచ్చిన విద్యుత్ వినియోగదారులకు, రైతులకు, సిబ్బందికి, భోజనాలు లేక అవస్థలు పడ్డారు. ఉదయం 11 గంటలకు జరగాల్సిన సమావేశం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమై మూడు గంటలకు ముగించడంతో ఆకలితో అలమటించారు. విద్యుత్‌శాఖ వారు చేసిన భోజనాలు అందరికీ సరిపోకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. చివరకు విద్యుత్‌శాఖ సిబ్బంది కూడా తినలేని పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుండి సమావేశంలో కూర్చున్నప్పటికీ భోజనాలు లేకపోవడంతో కొంతమంది విద్యుత్‌శాఖ అధికారులపై శాపనార్థాలు పెడుతూ వెళ్లిపోయారు. సరిపడా వంట చేయకపోవడం, భోజనాల దగ్గర ఎవరు పట్టించుకోకపోవడంతో, ఈ పరిస్థితి ఏర్పడిందని, మాకే భోజనాలు అందలేదని విద్యుత్ శాఖ సిబ్బంది వాపోతు వెళ్లిపోయారు.

దేనికైనా 'రెడీ'

- మొదలైన రేషన్ డీలర్ల సమ్మె
- ఆగిపోయిన ప్రజా పంపిణీ వ్యవస్థ
- తగ్గేదేలే అంటున్న డీలర్లు
- సమ్మెపై సర్కార్ సీరియస్
- చట్ట విరుద్ధమంటూ మండిపాటు
- ప్రత్యామ్నయ ఏర్పాట్లపై పౌరసరఫరాల శాఖ సమాలోచన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమస్యల సాధన కోసం రేషన్ డీలర్లుసమ్మె బాట పట్టారు. ప్రభుత్వంతో గతంలో జరిపిన చర్చలు సఫలం కాకపోవడంతో చేసేదేమీ లేక డీలర్లు నిరసనకు దిగారు. సమ్మె విరమించకపోతే కఠిన నిర్ణయాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిస్తున్న తెలంగాణ రేషన్ డీలర్లు వెనకడుగు వేయటం లేదు. సమస్యల పరిష్కారం కోసం సై అంటున్నారు. ఉద్యోగ భద్రత.. బకాయిల చెల్లింపు జరిగే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని ఎంతవరకైనా తగ్గేదే లే అంటూ తేల్చి చెబుతున్నారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం సోమవారం వరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందివ్వడంలో కీలకంగా ఉన్న తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పౌరసరఫరాలకు వచ్చిన అవార్డులే తమ పనితనానికి నిదర్శనం అని పేర్కొంటున్నారు. నేటికీ మూడు నెలలకు సంబంధించిన కమిషన్ కూడా ఇవ్వలేదనివేదన చెందుతున్నారు. రేషన్ డీలర్లు సమ్మెలోకి వెళుతుండడంతో ప్రజాపంపిణీ వ్యవస్థ నిలిచిపోనుంది. దీంతో నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఉన్న 2064, నల్లగొండ జిల్లాలో ఉన్న 991 షాపులు మూత పడనుండగా 4.50 లక్షల కార్డుదారులకు బియ్యం సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది. కాగా రాష్ట్ర ప్రభుత్వ మాత్రం డీలర్ల సమ్మె చేయడంపై సీరియస్ అవుతుంది. డీలర్లు సమ్మె చేయడం చట్ట విరుద్ధమని పేర్కొంటుంది. నేటికీ డీడీలు కట్టని డీలర్ల ను సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కమిటీ వేసి వారికి అవుతున్న ఖర్చులు తదితర విషయాలపై నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుంటుందని చెప్పినప్పటికీ డీలర్లు సమ్మెకు దిగడం తగదని సంబంధిత శాఖ కు సంబంధించిన కొందరు అధికారులు పేర్కొంటున్నారు. రేషన్ డీలర్లు వెనక్కి తగ్గకపోవడంతో పౌరసరఫరాల శాఖ ప్రత్యామ్నయ చర్యలు చేపట్టింది. నిత్యవసర సరుకులను యథావిధిగా చరపరా చేసేందుకు చర్యలు చేపట్టింది. మహిళా సంఘాల సభ్యులతో పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే మహిళా సంఘాల జాబితాను రూపొందించిన అధికారులు సరుకులు తరలించిన అనంతరం కార్యచరణ సిద్ధం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.



చేరుకోని నిల్వలు...

సాధారణంగా ఎం ఎల్ ఎస్ పాయింట్ల నుండి ప్రతి నెల చివరిలోగా దుకాణాలకు బియ్యం పంపించాలి. ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. కాగా గత ఆరు నెలలుగా రెండవ వారంలోనే బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ నెలలో ఇప్పటికీ బియ్యం సరఫరా జరగలేదు.

దీర్ఘకాలిక సమస్యలు...

2021లో సమ్మె నోటీసు ఇచ్చారు. గౌరవ వేతనం కావాలని పోరాడారు. పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరించాలని, ఎంఎల్ఎస్ పాయింట్లలో వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని, శాశ్వత ఆథరైజేషన్ ఇవ్వాలని, కారుణ్య నియమాకాలను 50 సంవత్సరాలకు పెంచాలని, నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఇలా పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు ప్రభుత్వం మంత్రులతో కమిటీ వేసి చాలా కాలమే గడిచింది. అయినా కూడా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మరోమారు నిరసన బాట పట్టారు.

పావులుగా వాడుకుంటున్నారు...

పోరేపల్లి నాగరాజు (రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు)



రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల క్రితమే సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. సిరిసిల్ల, సిద్ధిపేట బహిరంగ సభలలో ముఖ్యమంత్రి స్వయంగా గౌరవ వేతనం ఇస్తామని చెప్పారు. నేటికీ అమలు జరగలేదు. ఎలక్షన్ల సమయంలో రేషన్ డీలర్లను పావులుగా వాడుకుంటున్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈసారి నిరంతరాయంగా సమ్మె కొనసాగిస్తాం. వెనక్కి తగ్గేదే లేదు.

ప్రారంభమైన వేలం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లు,పాక్షిక గృహాల వేలం సోమవారం ప్రారంభమైంది. జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్షిప్ 5వ విడత వేలం నిర్వహించారు.మొదటి రోజు ఈ వేలంలో 2 ఓపెన్ ప్లాట్ లకు 18 లక్షల 36 వేల రూపాయలు, 3 పాక్షిక గృహాలకు 44 లక్షల 20 వేల రూపాయలు రాగా, మొత్తం 62 లక్షల 56 వేల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరినట్లు తెలిపారు. ఈనెల 10వ తేదీ వరకు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉదయాదిత్య భవన్లో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్షిప్ భౌతిక వేలం నిర్వహిస్తారు. ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నాయినవాని కుంటలో కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయ నిర్మాణానికి సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వైష్ణవి కన్‌స్ట్రక్షన్స్ చైర్మెన్, పారిశ్రామిక వేత్త బుసిరెడ్డి పాండు రంగారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం పండు రంగారెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాసికర్ల వినయ్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

రాములు కుటుంబానికి నగేష్ పరామర్శ

ఆలేరుటౌన్:ప్రముఖ మావోయిస్టు నాయకులు తెలంగాణ ఉద్యమకారులు కోనాపురి సాంబశివుడు, అలియాస్ కోనపురి రాములు తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నందున, వారి తల్లిని సోమవారం ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదల నగేష్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరిగే మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు:ప్రజలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ అండెం రజితరాజిరెడ్డి అన్నారు. మోత్కూరు మండలం దాచారం గ్రామంలో సోమవారం మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా ఆమె ప్రారంభించిమాట్లాడారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజల కోసం కార్పొరేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు, ఉచితంగా మందులు అందించడం హర్షణీయమన్నారు. 160 మందికి వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయగా, పలు రకాల రోగాలతో బాధపడుతున్న వారిని బుధవారం బస్ ఏర్పాటు చేసి 'ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగపండ్ల ధనమ్మ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఆశా వర్కర్లు ఉషారాణి, మల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ

నవ తెలంగాణ - భువనగిరి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యదాద్రి-భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, అటవీశాఖ అధికారులు, ఆశా వర్కర్స్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, భువనగిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థినులు , ప్యానల్ లాయర్లు పారా లీగల్ వాలంటీర్లు, తెలంగాణ సంస్కృతి సారధి సంస్థ అందరూ పాల్గొన్నారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. న్యాయమూర్తులు పారా లీగల్ వాలంటీర్ కె. మల్లేశ్ తయారుచేసిన కాగితపు సంచులను చిరు వ్యాపారులకు అందించి ప్లాస్టిక్ బ్యాగుల వాడకం ఆపివేయాలని తెలిపారు . జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు మాట్లాడుతూ భూమిని కాపాడితేనే జీవం మనుగడ సాగుతుందని, అధిక ప్లాస్టిక్ ఉపయోగం విశ్వాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ కె. మురళీమోహన్, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర రావు, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజ రాణి, రేంజ్ ఆఫీసర్ కె. కిరణ్ కుమార్, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి సి. హెచ్. రాజశేఖర్ రెడ్డి పాల్గొని పర్యావరణ అంశాలపై, రేడియో ధార్మికత ముప్పుపై అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమములో వైద్యాధికారులు డా.వివేకానంద్, డా.కె. మురళి మోహన్ , డా. సాయికిరణ్ రెడ్డి, డా.బషీరుద్దీన్, డా.ప్రియాంక రెడ్డి మరియు సిబ్బంది, న్యాయసహాయ న్యాయవాది జి. శంకర్, భువనగిరి న్యాయవాదులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, భువనగిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పి.ఇ.టి. ప్రతిభ, స్కూల్ అసిస్టెంట్ రేణుక, పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ...

ఆలేరుటౌన్ : ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భం పురస్కరించుకొని మండల కేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన ర్యాలీ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ తెలిపారు. 10వ ఎన్సిసి బెటాలియన్, వరంగల్ వారి ఆదేశాల మేరకు 'మేరీ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్' కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ జరిపామని అనంతరం మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ ఎన్‌సీసీ కాడెట్లచే చేయించామని, అలాగే వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటామని, పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి, అవసరమైన అవగాహన పెంచడానికి చర్యలు చేపడతారన్నారు. విద్యార్థులు కూడా పర్యావరణాన్ని కాపాడటంలో ప్రముఖ పాత్ర వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామసుందరి లక్ష్మమ్మ నవీన్ కుమార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-బొమ్మలరామరం



మండలంలోని మర్యాల గ్రామంలో సోమవారం జెడ్పీహెచ్ఎస్‌లో 2010-11పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, గౌస్ మియ, జాంగిర్ అలీ, అరుణ, కృష్ణమూర్తి, విద్యార్థులు అనిల్, శ్రవణ్,అదిల్ బాలకృష,విజయ్, శ్యాంబాబు, నరేష్, వీరేష్, బిక్షపతి,గణేష్, నరేందర్, కళ్యాణి,భవాని, ఉమారాణి, మహేశ్వరి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరి అలాయి బలాయి ఆంతర్యమేంటి?

- రాజకీయ సమీకరణలో తెలంగాణ
- ఉద్యమకారులు. కర్ణాటకలో మాదిరిగా మేధావులు ఉద్యమకారులు ప్రత్యేక రాజకీయాలు నడుపుతారా?
- ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయి?

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాటానికి నాంది పలికిన భువనగిరి గతంలో మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం శ్రీకారానికి చుట్టింది అదే తరహాలో నేడు ప్రజాస్వామ్య సామాజిక తెలంగాణ పేరుతో మరో ఉద్యమానికి వేదిక కానున్నదియాదాద్రి భువనగిరి జిల్లాలో ఆదివారం పెద్ద ఎత్తున జిట్టా బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అలాయ్, బలాయి ఆంతర్యం ఏమిటని పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. నాడు ఉద్యమంలో పనిచేసి, టిఆర్ఎస్ లో పనిచేసే తర్వాత ఇతర పార్టీలకు లేక స్తబ్దతగా ఉన్న నాయకులందరూ ఆ వేదిక మీద కలుసుకున్నారు. మరికొందరు ఈ సభకు రాలేక తమ అభిప్రాయాలను తెలుపుతూ సందేశాలను పంపారు. ప్రస్తుతం బిజెపిలో ఉన్న జిట్ట బాల కృష్ణారెడ్డి గతంలో రాష్ట్ర యువజన అధ్యక్షునిగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా పేరు గడించారు. ఎన్నికలలో అవగాహనలు రాజకీయ సమీకరణలో భాగంగా అతనికి టిఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోవడంతో ఆ పార్టీ నుండి దూరమై తర్వాత స్వతంత్ర పార్టీని నిర్మించారు. అనంతరం వైయస్సార్ పార్టీలో చేరారు. ప్రస్తుతం బిజెపిలో కొనసాగుతున్నారు. దత్తాత్రేయకు దగ్గరగా ఉండే జిట్ట బాలకృష్ణ రెడ్డి బిజెపి లో ఉండి అసంతృప్తులుగా ఉన్న మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ని ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక వహించిన మాజీ మావోయిస్టు , ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, ప్రజా కళాకారుడు ఏపూరి సోమన్న , బంద్రు శోభ ఉమా, పిలిచారు. వారంతా హాజరయ్యారు. వారి తో పాటు నాడు పనిచేసిన భువనగిరి ఉద్యమకారుల బట్టు రామచంద్రయ్య పూస శీను భువనగిరి శ్రీనివాస్ తో పాటు ఈ జిల్లాలో పనిచేసిన ఉద్యమకారులను పార్టీలకతీతంగా అలాయి కార్యక్రమానికి పిలిచారు. వీరిని కాక టిఆర్ఎస్ నుండి బయటికి వచ్చిన ఖమ్మం జిల్లా నాయకుడు పొంగులేటి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావును, ప్రజా సమితి అధ్యక్షులు కోదండరాం, ప్రజాయుద్ధనౌక గద్దర్ ఆహ్వానం పలికినట్లు తెలిసింది. మీరు ఇతర పనిమీద ఉండడంతో రాలేకపోతున్నామని సందేశాన్ని పంపించారు.

కర్ణాటక మాదిరిగా మేధావులు ఉద్యమకారులు ప్రచారం నిర్వహిస్తారా?

కర్ణాటక రాష్ట్రంలో అధికార బిజెపికి వ్యతిరేకంగా ఏ పార్టీని కూడా గెలిపించాలని చెప్పకుండా మేధావులు సామాజిక ఉద్యమకారులు పెద్ద ఎత్తున ప్రచారం చాపకింద నీరుల నిర్వహించారు. ఆ పార్టీ ఓటమి కారకమయ్యారు. అదే తరహాలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను ఓడించడానికి సింగిల్ ఎజెండాతో ముందుకు రానున్నట్లు ఈ అలాయి బలాయి చూస్తే అర్థమవుతుంది. ఒకవైపు బీజేపీలో ఉన్న నాయకులు అసంతృప్తివాదులు, టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఎత్తులకు బలైన నాయకులు ప్రజా కళాకారులు కాంగ్రెస్లో కరుడుగట్టిన నాయకులు హాజరయ్యారు. భిన్న విధానాలు ఉన్న వీరు కేసీఆర్‌ను ఓడగట్టడానికి తమని తమరు విమర్శించకుండా సింగిల్ ఎజెండాతో ముందుకు పోతామని వేదిక మీదనే బహిరంగంగా చెప్పారు. ఒకవైపు సభా వేదికపై బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ కు వ్యతిరేకంగా గళం విప్పారు ఎలా ముందుకు పోవాలో సూచనలు చేశారు. అంతేకాకుండా ఒక్కొక్కరు వేదిక మీద నుండి వెళ్తూ ఇతర సామాజిక తరగతుల వారితో అంతరంగ సమావేశాలు నిర్వహించారు. ఇతర చోట్ల కలుసుకునే విధంగా సమయాలను ఇచ్చుపుచ్చుకున్నట్లు సమాచారం. మాజీ మంత్రి ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి గత తెలంగాణ ఉద్యమ చరిత్రను చెబుతూనే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో వివరించారు. ఈ సభ బిజెపిలో కొనసాగుతున్న జిట్టా బాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బిజెపి చేరికల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఈటల రాజేందర్ హాజరైన స్థానిక బిజెపి నాయకులు ఎవరు కూడా హాజరు కాకపోవడం స్పష్టంగా కనబడుతుంది. ఇది ప్రత్యామ్నాయ కూటమిగా ఏర్పడడానికి జరుగుతున్న ప్రయత్నము గా సభ సాగింది. తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థులుగా పోటీ చేయడానికి సిద్ధమైన ప్రజా కళాకారుడు ఏపూరి సోమన్న, అద్దంకి దయాకర్ తో చాలా ఆత్మీయతతో పలకరించుకున్నారు. కెసిఆర్ పై మాత్రమే విమర్శలను సంధిస్తూ ఇతర బిజెపి కాంగ్రెస్ కమ్యూనిస్టులపై ఇలాంటి విమర్శలు చేయలేదు.

సభ పై పోలీసుల నిఘా?

అలాయి బలాయి కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు బందోబస్తు కార్యక్రమం లో భాగంగా పోలీసులు వచ్చిన కొందరు మఫ్టీలో పోలీసులు వచ్చి అక్కడ తిష్ట వేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఎవరెవరు సభకు వచ్చారు. ఎంతమంది సమీకరణ జరిగింది వారు చెప్పే మాటలను ఎలక్ట్రానిక్ మీడియా చిత్రీకరించిన వీడియోలను సమీకరించినట్లు సమాచారం. ప్రత్యేక రాజకీయాలు నడుపుతారా రాష్ట్రవ్యాప్తంగా నెల రోజులుగా ప్రతిరోజు పత్రికలకెక్కుతున్న ప్రత్యేక రాజకీయాల అంశము భువనగిరిలో మరోసారి చర్చకు వచ్చింది నాటి ఉద్యమకారులు కేసీఆర్ ని దించడానికి ఎలాంటి ప్రయత్నానికైనా తమ సిద్ధమని ప్రకటించారు అలాయ్, బలాయి ద్వారా భువనగిరి మరోసారి రాష్ట్ర రాజకీయాల సమీకరణల అంశం తెరపైకి తీసుకువచ్చింది.

అన్ని రంగాల్లోనూ అభివృద్ధి నిరంతరం కొనసాగుతోంది

- నలగొండ జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి
- విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ- రామన్నపేట



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని, సాధించిన అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని నలగొండ జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ విధియోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాడు ఆవరించి ఉన్న చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ, విద్యుత్తు రంగంలో అద్భుత రీతిలో పురోగతి సాధించి, దేశానికే దారిచూపే టార్చ్ బేరర్‌గా తెలంగాణ నిలించిందని వారు అన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి దేశం నేర్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. కరెంట్ కోతలు, పవర్ హాలీడేలు, కరెంట్ కోసం ధర్నాలు, సబ్‌స్టేషన్ల ముట్టడి, రాస్తారోకోలు 2014కు పూర్వం నిత్య ఉండేవని, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అకుంఠిత దీక్షతో కరెంట్ నిరంతరాయంగా వెలుగులు పంచుతున్నారని అన్నారు. నేడు యావత్ భారతదేశంలో కరెంటు కోతలు లేని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రాష్ట్రం ఏర్పడిన రోజున కేవలం 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే ఉండేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాలతో ఆ ఉత్పత్తి 18,567 మెగావాట్లకు చేరుకుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి ఇది నిదర్శనమన్నారు. విద్యుత్ శాఖ డిఈ సామల రవిప్రసాద్, ఏడీఈలు సీహెచ్ నరేష్ కుమార్, మట్ట శ్రీకాంత్, ఏఈ జే. నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ జిల్లా అధికారులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీలు కన్నెబోయిన జ్యోతి, జల్లా ముత్తిలింగం, జడ్పీటీసీలు మాద ధనలక్ష్మి, తరాల బలరాం, మున్సిపల్ చైర్మన్లు రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, వైస్ చైర్మన్లు పోవుల నరసింహ కంభంపాటి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉద య్ రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, మెట్టు మహేందర్ రెడ్డి, కోళ్ల స్వామి, చెరుకు సోమయ్య, నీల జయమ్మ, ముత్యాల సుజాత, ఎంపీటీసీలు దోమల సతీష్, గొరిగి నరసింహ, గాదె పారిజాత, ఎండి ఆమేర్, నాయకులు బందెల రాములు, అంతటి రమేష్, పున్న వెంకటేశం, పోతరాజు సాయి, ఇనాయత్, బొడ్డు అల్లయ్య, రామిని రమేష్, బొక్క పురుషోత్తం రెడ్డి, పోలేబోయిన నరసింహ, కోళ్ల కిషన్, ఆవుల శ్రీధర్, జెట్టి శివప్రసాద్, నోముల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా చెరువుల పండుగను విజయవంతం చేయాలి

మోత్కూరు:తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న నిర్వహించనున్న ఊరూరా చెరువుల పండుగను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి కోరారు. ఊరూరా చెరువుల పండుగలో భాగంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద నిర్వహించేందుకు సోమవారం ఆయన మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డితో కలిసిస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు పండుగ ఘనంగా నిర్వహించేందుకు రైతులంతా భాగస్వాములు కావాలని, కార్యక్రమం నిర్వహణ కోసం స్థలాన్ని శుభ్రం చేసి సిద్ధం చేయాలని సూచించారు. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ పూడిపోయిన చెరువులు,కుంటలను మిషన్ కాకతీయలో రూ.కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని, చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండి ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. ఎమ్మెల్యే కిశోర్ కుమార్ మోత్కూరు పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేశారని, చెరువు సుందరీకరణ కోసం కూడా ఇటీవల నిధులు కేటాయించినట్టు తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే ఊరూరా చెరువు పండుగలో రైతులు, ప్రజాప్రతినిధులంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు పానుగుల విష్ణుమూర్తి, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, వనం స్వామి, లెంకల సుజాత, మలిపెద్ది రజిత, కోఆప్షన్ మెంబర్ పి.ఆనందమ్మ, నీటిపారుదలశాఖ ఏఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.